పేద విద్యార్థులను ఆదుకోవాలి

కందుకరూరు, జనవరి 4 : పేద విద్యార్థులను ఆదుకోవాలని ఉల్లాస్ డెలివరి మేనేజర్ శిరీషా తెలిపారు. మండల పరిధిలోని గూడూరు, నెదునూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 9,10 తరగతులు చదువుకుంటున్న 30 మంది విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున ఉల్లాస్ డెలివరీ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని కోరారు. చదువుకు కులాలు, మతాలు అడ్డుకారాదని పేర్కొన్నారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను దాతలు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో గూడూరు హెచ్ఎం కిషన్, నెదునూరు పాఠశాల ఉపాధ్యాయులు ఎండీ బషీర్, కందుకూరు బాలికల పాఠశాల ఉపాధ్యాయులు మాళవిక, ఎండీ అయూబ్, మృణాళిక, జయసింహారెడ్డి, ఓంకారం, ఎల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

12న సాంస్కృతిక సాహిత్య సంబురాలు

రవీంద్రభారతి, జనవరి 4 : సంక్రాంతిని పురస్కరించుకొని ఈ నెల 12న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సంక్రాంతి సాహిత్య, సాంస్కృతిక సంబురాలు నిర్వహిస్తున్నట్లు స్ఫూర్తి మ్యూజిక్, డాన్స్ అకాడమీ ఫౌండర్, డైరెక్టర్ , టీవీ కొరియోగ్రాఫర్ సూర్యతేజ సుభ్రాంత్ మాస్టర్ పేర్కొన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమ బ్రోచర్‌ను డాక్టర్ ఈఎస్ఎస్ నారాయణ మాస్టర్‌తో కలిసి ఆవిష్కరించారు. సంబురాల్లో ప్రతిభావంతులైన ఏ వయసు వారైనా పాల్గొన వచ్చునన్నారు. పాల్గొన దలిచిన వారు ఈ నెల 10లోపు 7893940600 నంబర్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

శివారు కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులు

ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, జనవరి 4: ప్రభుత్వాలపై ఆధారపడకుండా సొంత నిధులతో కాలనీని అభివృద్ధి చేసుకోవడం ఎంతో అభినందనీయమని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్, నిత్య హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సొంత నిధులు రూ. 12 లక్షలతో కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న మంచినీటి పైపులైన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శివారు కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు పూర్తిస్తాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కోట్లాది రూపాయలతో అండర్‌పాస్ రోడ్లు, ఫ్లైఓవర్లు నిర్మించి నియోజకవర్గాన్ని ట్రాఫిక్ ఫ్రీ జోన్‌గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, నాయకులు దీపావళి శ్రావణ్, సత్తిరెడ్డి, దీపావళి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యహోమ్స్‌లో ఏర్పాటు చేసుకున్న మంచినీటి పైపులైన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని శనివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, తిలక్‌రావు, ముద్దగౌని సతీశ్‌గౌడ్, తదితరులు

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతాం

సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ముందు ధర్నా చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

బడంగ్‌పేట, జనవరి 4: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి.. ఇప్పుడు విస్మరించారని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ అన్నారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ముందు మున్సిపల్ సిబ్బంది ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, ఎన్ఎంఆర్ ఫిక్స్ ఫే తీసుకుంటున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కనీసం వేతనం రూ.26000వేలు ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు అవుతున్న వేతన చట్టాన్ని తెలంగాణలో అమలు చేయాలన్నారు. కార్మికులందరికీ వారాంతపు సెలవులు ఇవ్వాలన్నారు. జాతీయ సెలవులు అన్ని కార్మికులకు వర్తించే విధంగా చూడాలన్నారు. అనారోగ్యంతో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దాసరి బాబు, శేఖర్ యాదవ్, భారతమ్మ, యాదమ్మ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తపేట ఆర్యవైశ్య సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కొత్తపేటలో శనివారం ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలు ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సమాజ సేవా కార్యక్రమాల్లో మరింత ఉత్సాహంతో ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాధురి శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి సత్తయ్య, కోశాధికారి ప్రభాకర్, ప్రతినిధులు బాలరాజు, చంద్రకాంత్, అశోక్ గుప్తా, రాజు గుప్తా, వెంకటేశం గుప్తా, సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. – *ఎల్బీనగర్, జనవరి 4*



మోహన్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతిలో హెడ్మాస్టర్, ఎస్‌టీయూ మండల అధ్యక్షుడు కట్టా ఆంజనేయులు, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పూలే ఆదర్శం

ఎల్బీనగర్, జనవరి 4: సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయులకు ఆదర్శమని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్‌టీయూ) ఉప్పల్ మండల అధ్యక్షుడు, మోహన్‌నగర్ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ కట్టా ఆంజనేయులు అన్నారు. జాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మోహన్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మహిళలకేకాక యావత్ దేశానికి మార్గదర్శకురాలని అన్నారు. ఈ సందర్భంగా మోహన్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని టీచర్లు శోభారాణి, సునీత, అరుణజ్యోతి, సంధ్య, అంజలిదేవి, నవనీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రథం ఆర్గనైజేషన్ కో ఆర్డినేటర్ మల్లీశ్వరి, అంగన్‌వాడీ ఇన్‌చార్జి సూపర్‌వైజర్, తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి మల్లన్నస్వామి కల్యాణోత్సవాలు

సైదాబాద్, జనవరి 4 : సైదాబాద్ కరణ్‌బాగ్ కాలనీలోని శ్రీ మల్లికార్జున దేవాలయంలో జరిగే మల్లన్నస్వామి కల్యాణ మహోత్సవాల (జాతర)కు సంబంధించిన ఏర్పాట్లను శనివారం ఆలయ ఈవో సత్యనారాయణ పరిశీలించారు. ఆలయ ఆవరణలో కొనసాగుతున్న ఫ్లోరింగ్, ప్రధాన ఆలయం పెయింటింగ్, ఇతర పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ నెల 11 నుంచి మూడు రోజుల పాటు జరిగే మల్లన్న స్వామి కల్యాణోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నామని తెలిపారు. 12న శ్రీబలిజ మెడల దేవి, గొల్ల కేతమ్మ సమేత శ్రీమల్లన్న స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆల య ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు మడిగల లక్ష్మారెడ్డి, క్రిష్ణ, త్రిమూర్తులు తెలిపారు.

సైదాబాద్ శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయ ఈవో సత్యనారాయణ, తదితరులు

అన్ని రంగాల్లో రాణించాలి..

కందుకూరు, జనవరి 4 : విద్యార్థులు అన్ని రంగాల్లో రానించాలని ఎంఈఓ నరసింహ తెలిపారు. మండల పరిధిలోని లేమూరు ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఎలక్షన్, ఒలంపియాడ్‌లపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు పోటాపోటీగా పాల్గొన్నారు. ఒలంపియాడ్ పరీక్షలో రాచలూరు పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని టీనా ప్రథమ స్థానంలో, తిమ్మాపూరు పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి జశ్వంత్ ద్వితీయ స్థానంలో, ఎలక్షన్ క్యాంపియన్‌లో మొదటి స్థానంలో రాచలూరు విద్యార్థి టీనా, ద్వితీయ స్థానంలో జశ్వంత్‌లు విజయం సాధించారు. ఈ సందర్భంగా వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ మూర్తూజ, శేఖర్‌రెడ్డి, రఘవీ,విద్యార్థులు పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసిన ఎంఈఓ నరసింహ

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

బీఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి

కందుకూరు, జనవరి 4 : బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువనాయకుడు కార్తీక్‌రెడ్డి కోరారు. శనివారం మండల సీనియర్ నేత సామ మహేందర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు ,కార్యకర్తలు ఆయన ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించినట్లు చెప్పారు. ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకత ఉందని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వివరించారు. పార్టీలో ప్రతి ఒక్కరికి న్యాయం జరు గుతుందని వివరించారు. కాంగ్రెస్ ప్రజలకు మోసపూరితమైన వాగ్దానాలు చేసిందని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చూపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌గౌడ్, ప్రభాకర్‌లు ఉన్నారు.

బీఆర్ఎస్ యువ నేత కార్తీక్‌రెడ్డితో మహేందర్‌రెడ్డి , తదితరులు

ఆర్యవైశ్య యువత విద్యాభివృద్ధే లక్ష్యం

నగేశ్ గుప్తా

చంపాపేట, జనవరి 4 : ఆర్యవైశ్య యువత విద్యాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా విద్యా కమిటీ నూతన చైర్మ న్ నాగబండి నగేశ్ గుప్తా అన్నారు. ఇటీవల కర్మన్‌ఘాట్‌లో జరిగిన ఆర్యవైశ్యుల విస్తృతస్థాయి సమావేశంలో చంపాపేట డివిజన్‌కు చెందిన వ్యాపారవేత్త నాగబండి నగేశ్ గుప్తా ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా విద్యా కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ విషయమై నగేశ్ గుప్తా శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్య యువత విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

ఎంఏ లాంగ్వేజెస్ పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 4: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఏ లాంగ్వేజెస్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

లా కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 4: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్ ఐదో సెమిస్టర్ రెగ్యులర్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకామ్ ఎల్ఎల్‌బీ తదితర కోర్సుల ఐదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 17 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. వివరాల కోసం www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం

మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సైదాబాద్, జనవరి 4 : ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. శనివారం అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని పల్టాన్ చౌరస్తా, దయానంద్ నగర్ కాలనీ, వీఆర్ రెసిడెన్సీ, గీతా రెసిడెన్సీ, అమీన్ కాలనీ, షా మౌజమ్ మసీద్ లైన్లల్లో రూ.1.80కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్, బాక్స్ డ్రెయిన్ పనులు పూర్తికాగా.. వాటిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానికులు కోరిన విధంగా కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేశామని, అదే విధంగా మరికొన్ని ప్రాంతాల్లో కొత్త రోడ్ల ప్రతిపాదనలు చేస్తున్నామని తెలిపారు. బాకర్‌బాగ్ కాలనీవాసుల సౌకర్యార్థం నూతన సామాజిక భవన మొదటి అంతస్తు పనులను పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చామని, అలాగే సపోటాబాగ్, హాజీ సర్వీస్ సెంటర్ వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి తాను కృషి చేస్తానని ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ మినాజ్, మజ్లిస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



షా మౌజమ్ మసీద్ వద్ద సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల

పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలి : చంద్రశేఖర్‌రెడ్డి

మన్సూరాబాద్, జనవరి 4: చెత్త డబ్బాలను షాపుల ప్రాంగణంలో ఏర్పాటు చేసుకుని ప రిసరాల పరిశుభ్రతకు సహకరించాలని శానిటేషన్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. మన్సూరాబాద్ డివిజన్, సరస్వతీనగర్ కా లనీ కమాన్ నుంచి పనామా చౌరస్తా జాతీ య రహదారికి ఆనుకుని షాపు యజమానులకు శనివారం శానిటేషన్ విభాగం ఆధ్వర్యం లో చెత్త సేకరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. షాపుల వద్ద చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకోనివారికి జరిమానా విధించడంతోపాటు లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జవాన్లు శ్రీనివాస్, హమీద్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

షాపుల ప్రాంగణంలో చెత్త డబ్బాల ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్న శానిటేషన్ సిబ్బంది

అంధుల సమస్యల పరిష్కారానికి కృషి

సైదాబాద్, జనవరి 4 : అంధత్వం శారీరానికి మాత్రమే కానీ జ్ఞానానికి కాదని, పట్టుదలతో పనిచేస్తే విజయాలు సాధించడం ఖాయమని శాసనమండలి సభ్యులు, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని బీకే ఫంక్షన్ హాల్‌లో శనివారం లూయీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అంధుల అక్షర ప్రధాత డాక్టర్ లూయీ బ్రెయిల్ 216వ జయంతి ఉత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సమాజంలో అంధులు, దివ్యాంగులు తమ వైకల్యాలను జయించి అనేకమంది పలు రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో తమ లక్ష్యం వైపు సాగిపోవాలని, అంధుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణారవీందర్ రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ మూతి నేని వీరయ్య, యూనియన్ బ్యాంక్ రిటైర్డు మేనేజర్ బక్కయ్య, డాక్టర్ కిశోర్ కుమార్, సంతోష్‌కుమార్, సిరికొండ లక్ష్మీనారాయణ, వెంకటేశ్ గౌడ్, అంబర్‌పేట శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట అంధ బాలికల ఉన్నత పాఠశాలలో..

మలక్‌పేట బీ–బ్లాక్‌లోని మలక్‌పేట ప్రభుత్వ అంధ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన డాక్టర్ లూయీ బ్రెయిలీ జయంతి ఉత్సవాలను సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ వసతిగృహంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ మండల ఉప విద్యాశాఖ అధికారి టి. రాధాకృష్ణ, డిప్యూటీ ఐఓఎస్‌లు సత్యనారాయణరావు, వరప్రసాద్ రెడ్డి, వెంకట్రాములు, డాక్టర్ సత్యనారాయణ, లయన్ జోగేంద్రసింగ్, సురేందర్ సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆష్రా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మలక్‌పేట ప్రభుత్వ అంధబాలికల పాఠశాలలో లూయీ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి

దాసురావు సేవలు అభినందనీయం..

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ



పదవీ విరమణ పొందిన ఆర్టీసీ కంట్రోలర్ బట్టు దాసురావు, బట్టు లక్ష్మి దంపతులను గజమాలతో సత్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ, తదితరులు

మలక్‌పేట, జనవరి 4 : ఆర్టీసీలో వివిధ హోదాల్లో పనిచేసి ఉద్యోగుల సంక్షేమానికి విశేషంగా కృషి చేసిన బట్టు దాసురావు అభినందనీయులని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ అన్నారు. ఆర్టీసీలో కంట్రోలర్‌గా పనిచేస్తున్న దాసురావు పదవీ విరమణ సందర్భంగా శనివారం మూసారాంబాగ్ ఈస్ట్ ప్రశాంత్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాసురావును గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మేడి పాపన్న మాదిగ మాట్లాడుతూ.. ఆర్టీసీలో క్యాజువల్ కండక్టర్ ఉద్యోగంతో తన ప్రస్తానాన్ని మొదలు పెట్టి రెగ్యులర్ అయిన తర్వా త 27 సంవత్సరాలు కండక్టర్‌గా, ఏడేండ్లు కంట్రోలర్‌గా పనిచేస్తూనే దళిత ఉద్యోగ సంఘాల నాయకుడిగా, ఎమ్మార్పీఎస్ జాతీ య ప్రధాన కార్యదర్శిగా, దళిత గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారని అన్నారు. ఓ వైపు ఉద్యోగ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూనే దళిత, గిరిజన ప్రజల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ వర్గీకరణ సాధనకు నిత్యం పోరాటం చేస్తున్నారని, దాసురావు ఉద్యమ స్ఫూర్తి పలువురికి ఆదర్శమని పేర్కొన్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బస్తీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని,సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి అనేక మంది పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పించిన దాసురావు శేష జీవితం కూడా సంతోషంగా గడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌లు గుర్రాల శ్రీనివాస్, కేదాసు మోహన్, పులిజాల గెలువయ్య, గంటా సుదర్శన్, జాతీయ మహిళాధ్యక్షురాలు రుక్కమ్మ, రాష్ట్ర అధ్యక్షురాలు బల్లం జ్యోతి, బట్టు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు యువతులు అదృశ్యం

గాయత్రి (ఫైల్)

హయత్‌నగర్, జనవరి 4: వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు యువతు లు అదృశ్యమయ్యారు. ఈ ఘటనలు హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నాయి. పోలీసుల కథనం ప్రకారం.. హయత్‌నగర్, మునగనూరు, మల్లికార్జుననగర్ కాలనీకి చెందిన గుంటి సత్యనారాయణ కూతురు గుంటి గాయత్రి (23) గచ్చిబౌలిలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉ ద్యోగిగా పని చేస్తుంది. ఉద్యోగ నిమిత్తం ఈనెల 3న సాయంత్రం 7 గంటలకు ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి తిరిగి రాలే దు. గాయత్రి ఆచూకీ కోసం ఆఫీస్‌తో పాటు స్నేహితులు, బంధువుల ఇండ్లలో వెతికినా జాడ తెలియరాలేదు. తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకు ఉద్యోగిని..

ప్రియ (ఫైల్)

హయత్‌నగర్, తొర్రూరు గ్రామా నికి చెందిన దీపక్ షా కూతురు ప్రియ (23) చంపాపేట లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో ఉద్యోగం చేస్తుంది. గతనెల 31న ఉద్యోగ నిమిత్తం బయటకు వెళ్లిన ప్రియ తిరిగి రాలేదు. సెల్‌ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ అయి ఉంది. బ్యాంకులో, స్నేహితులు, బంధువుల వద్ద ఆరా తీసినా ఇప్పటి వరకూ ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఎండీహెచ్ఎం పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) కోర్సు పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 9లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు.